విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న డాక్టర్ భాను శిరీష

కోటగిరి, జూన్ 29 : మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హోప్ (హెల్ప్ వన్ పర్సన్ ఎవ్రీ డే) సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ భాను శిరీష స్కూల్‌బ్యాగులు, పెన్నులు, నోట్‌బుక్కులను శనివారం పంపిణీ అన్నారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఒకరికి సాయం చేయడమే తన సంకల్పమని, పిల్లల చదువుకు తనవంతు సాయం చేస్తానని తెలిపారు. హెడ్‌మాస్టర్ కృష్ణమోహన్, రాజు, సాయి, ప్రదీప్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ముగిసిన శిక్షణ

వర్ని, జూన్ 30 : మండలకేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడురోజులుగా నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషకాహారం అందించడం, వారికి నేర్పించాల్సిన విద్యాబుద్ధులు తదితర అంశాలపై వర్ని, మోస్రా, రుద్రూరు, కోటగిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలి

ధర్పల్లి, జూన్ 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్హులైన విద్యార్థులు చేరాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. బీఏలో (ఇంగ్లిష్/ తెలుగు మీడియం) 112 సీట్లు, బీఎస్సీ బీజడ్‌సీ (ఇంగ్లిష్ మీడియం) 42 సీట్లు, బీకాం (ఇంగ్లిష్ మీడియం)లో 110 సీట్లు, బీఎస్సీ ఎంపీసీఎస్‌లో 48 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ కళాశాలలో నూతన తరగతి గదులు, పూర్తిస్థాయి మౌలిక వసతులతో మెరుగైన విద్యాబోధన అందిస్తున్నామని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రుద్రూర్ మండల సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాతా నాగేందర్

రుద్రూర్, జూన్ 29 : మండల సమీకృత భవనంలో ఎంపీపీ అక్కపల్లి సుజాతా నాగేందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు నివేదికను సభలో చదివి వినిపించారు. గృహజ్యోతికి అర్హులై ఉండి పెండింగ్‌లో ఉన్నవారు విద్యుత్ అధికారులను సంప్రదించాలని ఏఈ శ్రీనివాస్ సూచించారు. అనాథలు, చదివించే స్థోమత లేని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తమను సంప్రదించాలని, గుమ్మడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వసతి, విద్య అందిస్తామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించేలా ప్రోత్సహించాలని ఎంఈవో శాంతకుమారి తెలిపారు. ఎంపీపీ అక్కపల్లి సుజాతా నాగేందర్, జడ్పీటీసీ నారోజీ గంగారాం మాట్లాడుతూ.. పాలనలో భాగంగా ఇది తమకు చివరి సర్వసభ్య సమావేశమని, సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

బోధన్, జూన్ 29: సీజనల్ వ్యాధులపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. బోధన్‌లోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి వర్షాకాలంలో తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ విషయంలో తమ తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించాలని అన్నారు. దోమలు కుట్టకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, దీనికి తోడు దోమలు వ్యాప్తిచెందకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల కారణంగా మలేరియా, డెంగీ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని అన్నారు. అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు సంక్రమిస్తే తగిన చికిత్స తీసుకొని జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలి

బోధన్ పట్టణంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల్లో నీటినిల్వలు లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు తాగునీటి సరఫరాలో పైప్‌లైన్‌లు లీకేజీలు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణకు డీఎంహెచ్‌వో సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయనతో మాట్లాడిన అనంతరం, పట్టణంలోని ఆచన్‌పల్లి, రాకాసీపేట్ ప్రాంతాల్లోని ఉప వైద్యాధికారి డాక్టర్ విద్య రాన్‌వాల్‌కర్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇండ్ల ఎదుట నీటి నిల్వ చేసిన డ్రమ్ములు, ఇతర పాత్రలను పరిశీలించి నీటి నిల్వ ఉంచకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. డీఎంహెచ్‌వో వెంట జిల్లా అధికారులు జావీద్ హఫీజ్, స్వామి సులోచన, వెంకటేశ్వర్, హెల్త్ నర్సింగ్ అధికారి నిర్మల, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

జాబ్‌మేళాకు హాజరైన విద్యార్థులు

జాబ్ మేళాకు విశేష స్పందన

ఖలీల్‌వాడి, జూన్ 29 : జిల్లాకేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివార ంనిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. సుమారు 300 మందికి పైగా అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. టాస్క్, కేర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ మాట్లాడుతూ.. యాక్సిస్ బ్యాంక్, స్విగ్గీ, వరుణ్ మోటర్ తదితర కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూ తీసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల బాలకృష్ణ, టాస్క్ సెంటర్ మేనేజర్ రఘుతేజ, హన్మంతు, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది వినయ్, నరేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాసర్ల నరేశ్‌రావు, డేగల వైష్ణవికి బాల సాహిత్య పురస్కారాలు

సుభాష్‌నగర్, జూన్ 29 : జిల్లాకు చెందిన కవులు కాసర్ల నరేశ్‌రావు, డేగల వైష్ణవికి సిద్దిపేట పెందోట బాలసాహిత్య పురస్కారాలను ప్రకటించారు. సిద్దిపేటలోని శివానుభవ మండప ప్రాంగణంలో పురస్కారాలను నేడు (ఆదివారం) అందజేయనున్నట్లు శ్రీవాణి సాహిత్య పరిషత్, పెందోట వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకావిష్కరణలు, కవిసమ్మేళనాలు ఉంటాయని, భాషాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదు

- **పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్**

వినాయక్‌నగర్/ సారంగపూర్/ కోటగిరి / రుద్రూర్/ ఖలీల్‌వాడి, జూన్ 29 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ అన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించిన పలువురు సిబ్బంది ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీటీసీ ఎస్సై ఎల్లయ్య, నిజామాబాద్ రూరల్ ఏఎస్సై రాములు, పీసీఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.రామ్‌సింగ్, మహిళా పీఎస్ హెడ్ కానిస్టేబుల్ జనార్దన్ ఉద్యోగ విరమణ చేయగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ కోటేశ్వరరావు, సీసీఆర్‌బీ ఏసీపీ రవీందర్‌రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

పోలీసు సిబ్బందిని సన్మానిస్తున్న సీపీ కల్మేశ్వర్ సింగెనవార్

నగర శివారులోని సారంగాపూర్ జడ్పీ హైస్కూల్‌లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న హెడ్మాస్టర్ మనోహరస్వామికి గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. మనోహర్‌స్వామి దంపతులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ హన్మంతు, గ్రామపెద్ద అంజి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటగిరి మండలంలోని ఎత్తొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వైద్య ఉమానందన్ ఉద్యోగ విరమణ చేశారు. ఉమానందన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జి ఎంఈవో నాగ్‌నాథ్, హెడ్‌మాస్టర్లు అలివేలు, శ్రీనివాస్‌రావుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుద్రూర్ ఎంఈవో శాంతకుమారి ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు నారోజి గంగారాం, ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్, వైస్ ఎంపీపీ సాయిలు, కో-ఆప్షన్ సభ్యుడు మస్తాన్, ఎంపీవో సాయిలు, ఏపీవో మనోహర్, ఏపీఎం భాస్కర్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ పార్వతిని సన్మానిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

ప్రభుత్వ జనరల్ దవాఖానలో అసిస్టెంట్ నర్సింగ్ సూపరిటెండెంట్ పార్వతి ఉద్యోగ విరమణ చేయగా.. ఆమెకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దవాఖాన సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కరోనా సమయంలో రోగులకు పార్వతి నాణ్యమైన సేవలందించారని కొనియడారు. అనంతరం పార్వతి దంపతులను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మోడల్ స్కూల్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

రుద్రూర్, జూన్ 29 : మండలంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 4, బైపీసీలో 3, సీఈసీలో 15 సీట్లు, 9వ తరగతిలో 6, పదో తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జూలై 2వ తేదీన ఉదయం 10.30 గంటలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

బర్ధిపూర్, డిచ్‌పల్లి పీఏసీఎస్‌ల మహాజన సభ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్

డిచ్‌పల్లి, జూన్ 29 : మండలంలోని బర్ధిపూర్, డిచ్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రత్యేక మహాజన సభలను శనివారం ఏర్పాటు చేశారు. రైతుబంధు పథకం అమలుపై సలహాలు, సూచనల కోసం మహాజన సభను ఏర్పాటు చేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. సభకు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ హాజరై మాట్లాడారు. రైతుబంధు పథకంపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి, మహాజన సభలో తీర్మానం చేసి, ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. 10 ఎకరాల రైతుకు రైతుబంధు అమలుచేయాలని, నాలా భూములు, చెరువులు, సాగు లేని భూములకు అవసరం లేదని తీర్మానించారు. ఆదాయ పన్నుతో సంబంధం లేకుండా రైతులకు రైతుబంధు పథకం అందజేయాలని, వానకాలం సీజన్‌లో జూన్ 10, యాసంగి సీజన్‌లో నవంబర్ 15వ తేదీలోగా రైతుబంధు సహాయం అందేలా చూడాలని రైతులు కోరారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి రాంబాబు, భావన, రూపేశ్, ఆశ్రిత, సొసైటీ సీఈవోలు కిషన్, నారాయణరెడ్డి, చైర్మన్లు రామకృష్ణ, రాంచందర్‌గౌడ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు ఫ్రీజర్ వితరణ

ముప్కాల్ వీడీసీ సభ్యులకు బాడీ ఫ్రీజర్‌ను అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

బాల్కొండ, జూన్ 29: బాల్కొండ లయన్స్ క్లబ్‌కు బాడీ ఫ్రీజర్‌ను లయన్స్ క్లబ్ చైర్మన్ జ్ఞానసాగర్‌రెడ్డి వితరణ చేశారు. శనివారం కిసాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఫ్రీజర్‌ను దివంగత నల్ల నారాయణరెడ్డి జ్ఞాపకార్థంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలోని తమ ఆప్తుల అంత్యక్రియలకు వచ్చే వరకు స్థానికులు శవపేటిక ఫ్రీజర్‌ను వాడుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, బాధ్యులు పోతు ప్రసాద్, మల్లేశ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

ముప్కాల్, జూన్ 29: ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు బాడీ ఫ్రీజర్‌ను క్లబ్ సభ్యులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ముస్కు రాజేశ్వర్, సెక్రటరీ కట్ట మహేశ్ యాదవ్, కోశాధికారి జక్కుల రాము, వీడీసీ చైర్మన్ లింగం, సెక్రటరీ గంగారెడ్డి, కోశాధికారి నరేశ్, మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చాకు లింగం, సిద్ద రమేశ్, లోక నర్సయ్య, ఏలేటి రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు, గర్భిణులకు పోషకాహారం అందించాలి

నందిపేట్, జూన్ 29 : మండల కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ఉన్నతాధికారులు శనివారం అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో రసూల్ బీ మాట్లాడుతూ ఈసీసీఈ శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. వారికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లన్నీ మోడ్రన్ అంగన్‌వాడీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో మూడు సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తడ్‌పాకల్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి పురస్కారం

విద్యార్థినికి రాష్ట్ర స్థాయి పురస్కారం అందజేస్తున్న ఉపాధ్యాయ బృందం

ఏర్గట్ల, జూన్ 29: మండలంలోని తడ్‌పాకల్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మహ్మద్ రిమ్‌షాకి రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారం అందుకున్నట్లు హెచ్ఎం అబ్దుల్ జావిద్, తెలుగు పండితుడు ప్రవీణ్ శర్మ శనివారం తెలిపారు. వసుంధర విజ్ఞాన మండలి పెద్దపల్లి వారు గత ఏప్రిల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పర్యావరణం కవిత పోటీల్లో మొత్తం ఐదుగురు విద్యార్థులు పురస్కారానికి ఎంపికవగా.. అందులో తమ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పేర్కొన్నారు. నిర్వాహకులు పంపిన పురస్కారం, బహుమతి, ప్రశంసాపత్రాన్ని విద్యార్థినికి శనివారం అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, కృష్ణప్రసాద్, గంగాధర్, నవీన్, అనంద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, AMRAJ NARAYANA S/O AMRAJ NARSIMLU H.NO.3-1 KAMMARPALLY (DIST) NIZAMABAD CHANGED MY SURNAME AS AMRAJI NARAYANA S/O NARSIMLU.
NTZ-340066

WANTED TEACHERS

★Wanted Teachers to Teach Telugu, Hindi, English, Maths, Physics, Biology and Social Note: Wanted Lady Accountant, Little Heart High School, Namdevwada, Nzb. Nursery to X Std. Contact No. 8309582476
NTZ-324943

CHANGE OF NAME

★I, SANTHA GANGA REDDY, S/o. Saya Reddy, R/o. H.No. 5-42/10, Bussapur (Vi), Mendora (Mdl), Nizamabad (Dist)-503 218, TS, have Changed My Name as ARUGUMEEDI GANGA REDDY for all Records purpose.
NT-97788

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బోధన్ మున్సిపల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

రెంజల్ తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

బోధన్ మున్సిపల్ ఎదుట ధర్నా

శక్కర్‌నగర్, జూన్ 29: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా నాయకుడు బండారు మల్లేశ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు నెలనెలా వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరారు. పీఆర్‌సీ బకాయిలు, కార్మికులకు కావాల్సిన పనిముట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా కానుకలు అందజేయాల్సి ఉండగా ఈ విషయం గురించి ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఈర్షాద్, మోహన్, మున్సిపల్ కార్మిక నాయకులు గంగామణి, పోశెట్టి, అబ్బయ్య, భూమయ్య, సాయిలు, రాజు, శంకర్, గంగారాం, కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల పరిశీలన

ఆర్మూర్‌టౌన్,జూన్ 29: పట్టణంలోని 3, 19వ వార్డుల్లో చేపట్టిన అక్రమ ఇండ్ల నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ హరీశ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అక్రమ కట్టడాలు చేపడితే వాటిని పనులను నిలిపివేయించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమతి లేనిదే ప్రజలు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. పట్టణంలో శానిటేషన్ పనులతోపాటు బస్టాండ్ ఆవరణలో, సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో వంటగది, ఆల్‌ఫోర్స్ కళాశాలలో కొనసాగుతున్న పనులను కూడా మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు.

విచారణకు సహకరిస్తా

మాక్లూర్ విండో చైర్మన్

మాక్లూర్, జూన్ 29: సొసైటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై చేపట్టిన విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని మాక్లూర్ పీఏసీఎస్ చైర్మన్ బురోల్ల అశోక్ అన్నారు. శనివారం ఆయన సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ.. గత చైర్మన్ హయాంలో సుమారుగా రూ. 2 కోట్ల వరకు అవినీతి జరిగిందని, ప్రభుత్వం విచారణ అధికారిణి నియమించిందని తెలిపారు. తనకన్నా ముందు ఉన్న చైర్మన్ పలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.

మరమ్మతు పనులు ప్రారంభం

ఆర్మూర్‌టౌన్, జూన్ 29: మండలంలోని చేపూర్‌లో ఊర చెరువు తూము మరమ్మతుల పనులను వీడీసీ సభ్యులు శనివారం ప్రారంభించారు. నిజాంసాగర్ నుంచి గుత్ప ఎత్తిపోతల ద్వారా ఊర చెరువుకు నీరందించే ప్రధాన కాలువకు మరమ్మతులు ప్రారంభించినట్లు వీడీసీ అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు.

రెండు గ్రామాలకు హద్దులు చూపండి..

తహసీల్దార్‌కు ముప్కాల్ రైతుల వినతి

ముప్కాల్, జూన్ 29: ముప్కాల్‌తోపాటు బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామాల మధ్య సరిహద్దులను చూపాలని ముప్కాల్‌కు సన్నకారు రైతు సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు వారు తహసీల్‌లో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీకాంత్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సన్నకారు రైతు సంఘం అధ్యక్షుడు టి. సాయన్న మాట్లాడుతూ.. ముప్కాల్, బస్సాపూర్ గ్రామాల మధ్య కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ఉందని ఈ విషయంలో రెండు గ్రామాల మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో హద్దులు చూపుతూ రెండు గ్రామాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు నరేశ్, దినేశ్, మహేశ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

పదెకరాల వరకు రైతుభరోసా ఇవ్వాలి

జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

మాక్లూర్‌లో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

మాక్లూర్, జూన్ 29: సాగులో లేని భూములకు రైతుభరోసా ఇస్తే డబ్బులు దుబారా కావడంతో పాటు ప్రభుత్వంపై భారం పడుతుందని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ బురోల్ల అశోక్ అధ్యక్షతన శనివారం ప్రత్యేక మహాజన సభ నిర్వహించి, రైతుభరోసాపై రైతుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి జడ్పీచైర్మన్ హాజరై మాట్లాడుతూ..కుటుంబానికి 10 ఎకరాల వరకు ఎకరానికి రెండు పంటలకు రూ. 15వేల చొప్పున రైతు భరోసాను ఇవ్వాలని సూచించారు. సభలో పాల్గొన్న కొందరు రైతులు మాత్రం 5 ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని, మెజార్టీ రైతులు 5ఎకరాల పంటకు ఇవ్వాలని తీర్మానం చేసి పంపాలని ప్రత్యేకాధికారి పాపయ్యకు సూచించారు. విండోలో అవినీతికి పాల్పడిన చైర్మన్, సిబ్బందిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ కోరారు. ప్రత్యేకాధికారి పాపయ్య, ఏ వో పద్మ, సత్యనారాయణ, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, సీఈవో విష్ణు పాల్గొన్నారు.

ఆలూర్‌లో ప్రత్యేక మహాజన సభ

ఆలూర్, జూన్ 29: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. సభలో రైతుభరోసా అమలుపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించినట్లు అధ్యక్షుడు తంబూరి శ్రీవివాస్ తెలిపారు. ఐదెకరాల్లోపు ఉన్న రైతులకు రైతుభరోసా ఇవ్వాలని సహకార సంఘ సభ్యులు వారి అభిప్రాయాలను వెల్లడించినట్లుపేర్కొన్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు జీవనభృతి అందించాలి

రెంజల్, జూన్ 29 : వ్యవసాయ కూలీలకు జీవన భృతి అందించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసీల్ ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. పెరుగుతున్న ధరలతో కూలీలు సతమతమవుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర, మండల నాయకులు పార్వతి రాజేశ్వర్, పుట్టి నడిపి నాగన్న, ఒడ్డెన్న, నసీర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **వానలు కురవాలని పూజలు-** సిరికొండ, జూన్ 29 : మండలంలోని హుస్సేన్‌నగర్‌లో వర్షాల కోసం గ్రామదేవతలకు శనివారం జలాభిషేకం, ప్రత్యేకపూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని ముడుపులు కట్టి మొక్కుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.
- **సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి -** ఇందల్వాయి, జూన్ 29 : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి శంకర్ అన్నారు. మండలం